

## గన్నవరంలో వైభవంగా గణేష్ నిమజ్జనాలు

### గన్నవరంలో 28 కేజీల లడ్డును రూ. 1.50 లక్షలకు దక్కించుకున్న మోర్ల వంశీ

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనాలు వైభవంగా బుధవారం జరిగాయి. విజేత టైలర్స్ సెంటర్ లో శ్రీ విఘ్నేశ్వర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28వ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద 28 కేజీల లడ్డును వేలం పాటలో గన్నవరం కు చెందిన మెర్ల వంశీ రూ. 1.50 లక్షలకు దక్కించుకున్నారు. రెండువేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా గణేష్ నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయకుడిని కూర్చోబెట్టి తీన్మార్ డబ్బులు, కోలాటం, మేళ తాళాలతో పలు వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఏలూరు కాలవలో నిమజ్జనం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జే .మల్లికార్జునరావు, వై ఈశ్వరరావు, ఎం రాంబాబు, జి సుబ్బారావు, బి శేషగిరి.భక్తులు, యువకులు, మహిళలు,తదితరులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పాఠశాల బస్సు డ్రైవర్లదే కీలక బాధ్యత జిల్లా కలెక్టర్. జి.లక్ష్మీశ

కృష్ణా/ఎన్టీఆర్ జిల్లా(వాయిస్ టుడే): పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో బస్సు డ్రైవర్ల బాధ్యత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. డ్రైవర్లు నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ, రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బెంజ్‌సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల బస్సు డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని, డ్రైవింగ్ నైపుణ్యంతో పాటు సహనం, సమయపాలన, మంచి ప్రవర్తన, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు శిక్షణ పొందాలని తెలిపారు.

విద్యార్థుల భద్రత కోసం పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.పురేంద్ర, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, అధికారులు, సిబ్బంది, పాఠశాల బస్సు, టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.



## పిఎన్ఆర్ కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో పిఎన్ఆర్ కాలనీలో వినాయక నవరాత్రి వేడుకలు

జహీరాబాద్, వాయిస్ టుడే, సెప్టెంబర్ 23: జహీరాబాద్ పట్టణంలోని పిఎన్ఆర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుటుంబ సమేతంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాలు ఏవైనా కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో, సోదరభావంతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప నినాదాన్ని చాటేలా ప్రతి ఒక్కరూ పరస్పర సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని అన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులు నరేష్, అభిషేక్, పవన్ చౌహాన్, పాలింకర్ శోభతో పాటు కాలనీ వాసులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు, 37వ వార్డు కౌన్సిలర్ మహిపాల్ యాదవ్, 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ యాకూబ్, మొహమ్మద్ అబ్దుల్లా, విద్యార్థి నాయకుడు మహమ్మద్ ఫయాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇస్మాయిల్, మొహమ్మద్ ఉస్మాన్, బీజేపీ నాయకులు పాలెంకర్ సంతోష్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు బిజ్జ రఘుకాంత్ పాల్గొన్నారు...అలాగే కాలనీ ప్రముఖులు బసవరాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, బసవరాజ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గణేష్ లడ్డూ కైవసం చేసుకున్న సాగర్ల స్వామి-సంధ్య దంపతులు

### పోచెట్టిపల్లిలో ఘనంగా గణేష్ లడ్డూ వేలం

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా: పోచెట్టిపల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ లడ్డూ వేలం పాటను నిర్వహించగా గ్రామానికి చెందిన సాగర్ల స్వామి--సంధ్య దంపతులు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూను నిర్వాహకులు వారికి అందజేశారు. గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్

వేములపల్లి సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాన ప్రసాద దాత:- బొంగర్ల సుకన్య--వినోద్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమ0 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెగట్టి రవీందర్ రెడ్డి,టీపీసీసీ మెంబర్ చిరుమరి క్రిష్ణయ్య ఎస్ ఐ వెంకటేశ్వర్లు స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్, వార్డ్ మెంబర్స్ మాతంగి సుధీర్ హాజి.నవీద్ రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, గంజి శ్రీనివాస్, పుట్టల పెద్ద వెంకన్న, పుట్టల కొమ్ము వెంకన్న, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పందిరి రవి, చేట్టిపల్లి బాలకృష్ణ, పగడాల రాకేష్, రేవంత్, సుమంత్, వెంకటేష్, చందు, శ్రీను, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఎంపీపీగా బాధ్యతలు అప్పగించిన వంశీ మోహన్‌కు ధన్యవాదాలు

### పదవి వీడ్కోలు సమావేశంలో ఎంపిపి అనగాని రవి

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో 5 ఏళ్ళు పూర్తి చేసుకున్న పాలక వర్గానికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పాల్గొన్నారు. వంశీ మోహన్ నేతృత్వంలో ఎంపీపీ అనగాని రవి, ఎంపీటీసీ సభ్యులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కారించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అనగాని రవి మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాజకీయాలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ ద్వారా నిధులు కేటాయించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రాంతాల్లో రోడ్లు, డ్రైయిన్లు వంటి మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేసినట్లు తెలిపారు. బీసీ వర్గానికి చెందిన తనపై నమ్మకంతో ఎంపీపీగా బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే వంశీమోహన్ కు సహకరించిన పాలకవర్గ సభ్యులు, అధికారులకు అనగాని రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. ఐదేళ్ల పదవి కాలం పూర్తిచేసుకున్న జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి , జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎం.డీ.గౌసాని, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి లను కూడా ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీఓ టి.భారతి, పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ సాయంతో పేద కుటుంబాలకు భరోసా



జహీరాబాద్, వాయిస్ టుడే, సెప్టెంబర్ 23: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని ప్యాలవరం గ్రామానికి చెందిన మునిపల్లి జగదాంబ, రాజు కుటుంబాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు..సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంత్‌రావు పాటిల్, ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు...ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ప్యాలవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్ల శివకుమార్, డీసీసీ సొసైటీ డైరెక్టర్ గొల్ల శ్రీశైలం, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 5 ఏళ్ల పాటు మండల అభివృద్ధి కి సహకరించిన పాలకవర్గానికి ధన్యవాదాలు:ఎంపీపీ అనగాని రవి



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న పాలకవర్గానికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అనగాని రవి, ఎంపీటీసీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ధుశాలు వాళ్ళు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనగాని రవి మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులుగా ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన వల్లభనేని వంశీ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మండల పరిషత్తు ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించినట్లు చెప్పారు. ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఐదేళ్లపాటు అభివృద్ధి పనులకు సహకరించిన తోటి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదవి కాలం పూర్తి చేసుకున్న జడ్పిటిసి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, వైస్ ఎంపీపీ సాతులూరి శివ నాగరాజుకుమారి కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## బందోబస్తుకు వచ్చి.. విగతజీవిగా మారి

### ద్విచక్ర వాహనం ఢీకొని కొత్తగూడెం టూటౌన్ ఎస్సై మృతి



నారాయణగూడ: గణేశ్ నిమజ్జన బందోబస్తు కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఓ ఎస్సైను గుర్తుతెలియని ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన హైదరాబాద్ సైఫాబాద్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్ కథనం ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టూటౌన్ ఠాణాలో ఎస్సైగా పనిచేస్తున్న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం నివాసి కె.వెంకన్న(57) గణేశ్ నిమజ్జనం బందోబస్తు నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చారు. ఎన్టీఆర్ గార్డెన్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద ఆయనకు విధులు కేటాయించారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత 2 గంటల సమయంలో సచివాలయం మార్గం నుంచి అంబేడ్కర్ విగ్రహం వైపు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసుకుంటూ వచ్చిన ద్విచక్రవాహనదారుడు వెంకన్నను బలంగా ఢీకొట్టి, ఆపకుండా పరారయ్యాడు. రోడ్డుపై పడిపోయిన ఎస్సైకి తల, కుడి మోకాలు, కుడిచేతికి తీవ్ర గాయాలయ్యాయి. లక్డీకాపూల్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆ ఎస్సై సైఫాబాద్ ఠాణాకు స్వయంగా వచ్చి ఫిర్యాదు ఇచ్చారు. తర్వాత తనకు పరిచయమున్న వ్యక్తిని పిలిపించుకుని స్వగ్రామానికి వెళ్లారు. మధ్యాహ్నం తర్వాత ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. తలలో రక్తస్రావమైనట్లు వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకన్న మృతిచెందారు. సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న ద్విచక్ర వాహనదారుడి కోసం గాలిస్తున్నారు.

## విద్యార్థిని మృతిపై విచారణ ముమ్మరం

జూలూరుపాడు: మండలంలోని వెంగన్నపాలెంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన నర్సింగ్ విద్యార్థిని హరిణి కేసుపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ ముమ్మరం చేశారు. అనుమానితుడిగా భావిస్తున్న యువకుడు పరారీలో ఉండగా, అతడి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, జూలూరుపాడు, చుంచుపల్లి సీఐలు శ్రీలక్ష్మి, రాయల వెంకటేశ్వర్లు, ఎస్సై జీనత్‌కుమార్ బాధిత కుటుంబం నుంచి వివరాలు సేకరించిన అనంతరం అనుమానితులపై దృష్టి సారించారు. మృతురాలి తల్లి తన కూతురిని ఇదే గ్రామానికి చెందిన యువకుడు ప్రేమించాడని, పెళ్లి చేసుకోవాలంటూ కోరగా, అందుకు నిరాకరించిన కారణంగానే హత్య చేసి ఉంటాడని పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. దీనిపైనే పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. అంతకు ముందు సమీప కుటుంబ సభ్యులు, బంధువులను సైతం విచారించారు. ఆమె మృతి చెందిన తర్వాత ఆ యువకుడు గ్రామంలో కనిపించకుండా పోయినట్లు తెలియడంతో పోలీసులకు అనుమానం బలపడింది. అతడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చేపట్టారు. ప్రేమించిన యువకుడు హత్యకు పాల్పడాల్సిన అవసరం ఎందుకొచ్చిందనే కారణాలపైనా మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. యువకుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే అసలు విషయం తెలిసే అవకాశం ఉంది.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**